RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 468 సోమవారం 16 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## కుప్పకూలిన హెలికాప్టర్

**చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం**

**ఉత్తరాఖండ్‌లో గౌరికుండ్‌లో ఘటన**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పుష్కర్ సింగ్ ధామి**



2

ఉత్తరాఖండ్‌లో మరో విషాద ఘటన జరిగింది. గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆర్యన్ ఏవియేషన్ కంపెనీ హెలికాప్టర్ 5.20 నిమిషాలకు కేదార్‌నాథ్ నుంచి భక్తులతో గుప్తకాశీ వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది.

## మాజీ సీఎం మృతదేహం గుర్తింపు

**నేడు రాజ్‌కోట్‌లో విజయ్ రూపాణి అంత్యక్రియలు**

**రాష్ట్రవ్యాప్తంగా సంతాప దినం**

**ఇప్పటివరకు 47 మంది వివరాలను గుర్తించిన వైద్యులు**

**విమాన ప్రమాద మృతులను గుర్తించేందుకు**

**కొనసాగుతున్న డీఎన్ఏ పరీక్షలు**

**24 మృతదేహాలు వారి కుటుంబ సభ్యులకు అప్పగింత**

2



అహ్మదాబాద్: గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ మృతదేహాన్ని గుర్తించినట్లు ఆ రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘ్వీ తెలిపారు. రూపాణీ కుటుంబ సభ్యుల నమూనాలతో మృతదేహం డీఎన్ఏ సరిపోలిందని వెల్లడించారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి డీఎన్ఏ సరిపోలిక గురించి తెలియజేసినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ పేర్కొన్నారు.ఇప్పటిదాకా 32 మంది మృత దేహాలను డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించామని బీజే వైద్య కళాశాల అదనపు సివిల్ సూపరింటెండెంట్ డాక్టర్ రజనీశ్ పటేల్ తెలిపారు. 14 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రమాద తీవ్రత వల్ల చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు కాలిపోవడంతో డీఎన్ఏ టెస్టులు చేస్తున్నామన్నారు. ఒక్కో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండడం డెడ్ బాడీల గుర్తింపు ఆలస్యం అవుతోందన్నారు. బాధితుల కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మృతులు ఉదయపుర్, వడోదర, ఖేడా, మెహ్సానా, అహ్మదాబాద్, బోటాడ్ జిల్లాలకు చెందినవారని స్పష్టం చేశారు.విషాదం జరిగిన మూడు

మిగతా 2లో




## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాన్ని ఆపుతా..!

**ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నాలు**

**మరోసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించానని చెప్పుకున్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. రెండుదేశాలు క్షిపణులతో దాడులు చేసుకుంటున్నాయి.

2




## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత సాంకేతిక బోధన



**సీఎం సమక్షంలో ఎన్జీవో సంస్థలతో విద్యాశాఖ ఒప్పందాలు**

**ఆరు ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం**

**ప్రభుత్వ పాఠశాలకు లబ్ది కలిగేలా విద్యాశాఖ ఎంవోయూలు**

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంఓయూలు కుదుర్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంఓయూ కుదుర్చుకొంది. తెలంగాణలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో




ఎయిరిండియా విమానంలో

## సాంకేతిక సమస్య

**18 గంటలు ఆలస్యం**

శనివారం గువాహటి నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక సమస్య.. 170 మంది విమాన ప్రయాణికులకు చేదు అనుభవాన్ని మిగిల్చింది

2

## 20న బంద్



2

## 53 కోట్ల రీఫండ్

**లోక్ అదాలత్ ద్వారా 6,848 మందికి నగదు పంపిణీ**

**హైదరాబాద్ పరిధిలో అత్యధికంగా రూ.14.54 కోట్లు**

**2024 నుంచి ఇప్పటి వరకు రూ.281 కోట్లు జమ**



హైదరాబాద్, జూన్ 15 : జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా 6,848 మంది సైబర్ క్రైమ్ బాధితులకు రూ.53 కోట్లను వారి ఖాతాల్లోకి జమ చేసినట్టు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయెల్ తెలిపారు. పోలీసు కమిషనర్లు, ఎస్పీల సమన్వయంతో 14న మెగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి సైబర్ క్రైమ్ నేరాలకు గురైన బాధితులకు ఊరట కలిగించేలా, వారి అకౌంట్లలో స్తంభింపజేసిన నగదును తిరిగి వారి ఖాతాల్లోకి జమ చేసినట్టు తెలిపారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ ద్వారా రూ.15.79 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రీఫండ్ సాధించగలినట్టు వివరించా రు. మార్చి 8న నిర్వహించిన

మిగతా 2లో

## బనకచర్ల ప్రాజెక్టుతో నీటి హక్కులకు తీవ్ర నష్టం

**నదీ జలాల బోర్డుల నియమాలు ఉల్లంఘిస్తున్నారు**

**ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఏపీ ప్రభుత్వం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ**



2



## ఐదుగురు జలసమాధి..

**దర్శనానికి వచ్చి.. బాసరలో నదిస్నానం చేస్తుండగా ప్రమాదం**

**మృతుల్లో ముగ్గురు అన్నదమ్ములు..**

**అందరూ హైదరాబాద్ వాసులే**

2

నెలాఖరులోగా స్థానిక సంస్థలకు

## ఎన్నికల షెడ్యూల్

**వారంలో రైతు భరోసా, సన్నాలకు బోనస్: మంత్రి పొంగులేటి**

ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని, కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించే మంత్రివర్గ సమవేశంలో చర్చించిన తర్వాత ఎన్నికల తేదీపై స్పష్టం వస్తుందని చెప్పారు.

2



## ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య..

గువాహటి, జూన్ 15: శనివారం గువాహటి నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక సమస్య.. 170 మంది విమాన ప్రయాణికులకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. శనివారం రాత్రి 9.20 గంటలకు విమానాన్ని ఎక్కితే, 18 గంటల ఆలస్యంగా ఆదివారం మధ్యాహ్నం బయల్దేరింది. ఫ్లైట్ ఐఎక్స్-1226లో సాంకేతిక సమస్య తలెత్తటంతో లోక్‌ప్రియ గోపీనాథ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులందర్నీ రెండుమార్లు ఫ్లైట్ నుంచి కిందకి దింపారు. దీంతో ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలో అత్యంత బాధాకరమైన పరిస్థితిని ఎదుర్కొన్నారని తెలిసింది.

## 53 కోట్ల రీఫండ్

మొదటి మెగా లోక్ అదాలత్‌లో ఒక రోజులో 3,527 మంది బాధితులకు రూ.14.3 కోట్లు తిరిగి చెల్లించినట్లు పేర్కొన్నారు.

అదే నెలలో మరో విడతలో 4,984 మందికి రూ.43.68 కోట్లు వారి ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.97.18 కోట్లను 11,832 మంది కి తిరిగి చెల్లించినట్టు శిఖాగోయెల్ వెల్లడించారు. అత్యధికంగా హైదరాబాద్ పరిధిలో 782 కేసులకు 14.54 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 2,997 కేసులకు 13.81 కోట్లు, రాచకొండ పరిధిలో 1,005 కేసులకు రూ. 11.01 కోట్లు, టీజీసీఎస్‌బీ ప్రధాన కార్యాల యం నుంచి 172 కేసులకు రూ.5.74 కోట్లు, సంగారెడ్డి పరిధిలో 163 కేసులకు రూ.1.62 కోట్లు, వరంగల్ పరిధిలో 250 కేసులకు రూ.89 లక్షలు రీఫండ్ చేసినట్టు పేర్కొన్నా రు. 2024 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు 30,478 కేసుల్లో రూ. 281.1 కోట్ల రీఫండ్‌ను జమ చేసినట్టు వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా సాంకేతిక బోధన

తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

## నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్

హైదరాబాద్: ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని, కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించే మంత్రివర్గ సమవేశంలో చర్చించిన తర్వాత ఎన్నికల తేదీపై స్పష్టం వస్తుందని చెప్పారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రిజర్వేషన్లకు అనుగుణంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని తెలిపారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామన్నారు. వారం రోజుల్లో అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని వెల్లడించారు. నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ వస్తుందని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు.

## ఐదుగురు జలసమాధి..

బాసర, జూన్ 15 : నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర గోదావరి వద్ద ఆదివారం ఉదయం తీవ్ర విషాదం నెలకొన్నది. బాసర గోదావరి వద్ద స్నానాలు ఆచరిస్తుండగా ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని మలక్‌పేట్, కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌కు చెందిన రాజస్థానీలు దాదాపు 18 మంది కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం రైలులో బాసరకు వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు గోదావరి వద్ద గల పుష్కరఘాట్‌కు వెళ్లారు. బోటులో గోదావరి మధ్యలో తేలిన ఇసుక మేట దగ్గరికి వెళ్లి అక్కడే స్నానాలు ఆచరిస్తుండగా కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌కు చెందిన రాకేశ్ (20), మదన్ (18), భరత్ (16), మలక్‌పేట్ డివిజన్‌లోని శాలివాహననగర్‌కు చెందిన కిరాణావ్యాపారి ప్రవీణ్ తమ్ముడు రితిక్ (22), అతని సమీప బంధువు వినోద్ (19) ప్రమాదవశాత్తు నీట మునిగారు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు కేకలు వేయగా.. బోటు నడిపే ఈతగాళ్లు వారిని కాపాడేందుకు ప్రయత్నించారు.బయటకు తీసి హుటాహుటిన అంబులెన్సులో భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. వైద్యులు వారికి ముందుగా సీపీఆర్ చేసినా స్పందించక పోవడంతో ఐదుగురు మృతి చెందినట్టు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐ మల్లేశ్ దవాఖానకు చేరుకుని ఘటనకు గల కారణాలను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్పీ తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేశారు.

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు..

గోదావరిలో మునిగి చనిపోయిన ఐదుగురు యువకుల్లో రాకేశ్, మదన్, భరత్ సొంత అన్నదమ్ములు. వినోద్ సమీప బంధువు కాగా మలక్‌పేట్‌కు చెందిన రితిక్ వీరి మిత్రుడు. ముగ్గురు అన్నదమ్ములు ఒకేసారి ఇలా ప్రమాదంలో మరణించడంతో తల్లి కన్నీరుమున్నీరైంది.

# మాజీ సీఎం మృదదేహం గుర్తింపు

మూడు రోజుల తర్వాత డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించే ప్రక్రియ వేగవంతమైంది. మూడు దశాబ్దాలలో దేశంలో జరిగిన అత్యంత దారుణమైన విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నేతృత్వంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు దర్యాప్తు చేపడుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. గత మూడు రోజులుగా ఏఏఐబీ బృందం ఘటనాస్థలిలో ఉండి దర్యాప్తు చేపడుతోందని రాష్ట్ర సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.బ్లాక్ బాక్స్ రికవరీ దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన భాగమని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బంచా నిధి పాణి అన్నారు. బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఇరుక్కుపోయిందన్నారు. దాన్ని అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. క్రేన్లు, కార్మికులు, ఇంజనీర్లను అందించాలని ఏఏఐబీ తమను కోరిందని, అందుకు సహకరించామన్నారు.మరోవైపు, విమాన ప్రమాదంలో మరణించినవారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. దుర్ఘటనలో మరణించినవారి సంఖ్య ఆదివారానికి 278 కు చేరిందని అధికారులు వెల్లడించారు. ప్రమాదస్థలిలో శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీస్తున్నామని తెలిపారు. శనివారం బీజే మెడికల్ కాలేజీ మెస్‌పై ఒక యువతి సహా మూడు మృతదేహాలు కాలిపోయిన స్థితిలో కనిపించాయన్నారు. ఆ యువతి ఎయిర్ ఇండియా సిబ్బంది అనుమానిస్తున్నామన్నారు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బిహార్‌కు చెందిన వైద్య విద్యార్థి రితేశ్ కుమార్ శర్మ త్రుటిలో తప్పించుకున్నాడు. ప్రమాదం జరిగినప్పుడు తాను క్యాంటీన్?లో భోజనం చేస్తున్నానని రితేశ్ చెప్పాడు. ఇంతలో విమానం అకస్మాత్తుగా క్యాంటీన్ భవనంలోకి ప్రవేశించిందని, పెద్ద పేలుడు సంభవించడంతో అక్కడ గందరగోళం నెలకొందన్నాడు. ఈ ప్రమాదంలో తాను గాయాలతో బయటపడ్డానని తెలిపాడు."గురువారం మధ్యాహ్నం 1.40 గంటలు అయ్యింది. మేము మెస్?లో భోజనం చేస్తున్నాం. మా మెస్ విమానాశ్రయం నుంచి 3- 4 కి.మీ దూరంలో ఉంది. మేము మొదటి అంతస్తులోని మెస్?లో ఆహారం తింటున్నాం. విమానం ఒక్కసారిగా కూలిపోవడంతో భవనం శిథిలాలు డైనింగ్ టేబుల్ మీద పడ్డాయి. విమానం లోపల ఉంచిన లగేజ్ బ్యాగులు నా కాళ్ల మీద పడ్డాయి. అప్పుడు నా కాలు, చేతికి గాయాలు అయ్యాయి. నా కళ్ల ముందు ఇద్దరు స్నేహితులు చనిపోయారు. పేలుడు జరిగినప్పుడు మాకేమి అర్థం కాలేదు. అందరం భయంతో పరుగెత్తాం" అని రితేశ్ కుమార్ శర్మ తెలిపాడు.



## కుప్పకూలిన హెలికాప్టర్

ఉత్తరాఖండ్‌లో: ఉత్తరాఖండ్‌లో మరో విషాద ఘటన జరిగింది. గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆర్యన్ ఏవియేషన్ కంపెనీ హెలికాప్టర్ 5.20 నిమిషాలకు కేదార్‌నాథ్ నుంచి భక్తులతో గుప్తకాశీ వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది. ఈ మేరకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో బయలుదేరిన 10 నిమిషాలకే హెలికాప్టర్‌కూలిపోయింది. దీంతో పైలట, ఓ చిన్నారితో పాటు హెలికాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి. శ్రద్ధ రాజ్‌కుమార్ జైస్వాల్ (35) - మహారాష్ట్ర ,కాశీ (25) - మహారాష్ట్ర, రాజ్ కుమార్ సురేష్ జైస్వాల్ (41) - గుజరాత్,విక్రమ్ - ఉత్తరాఖండ్, వినుద్ దేవి (66) - ఉత్తర్‌ప్రదేశ్, తుషిత్‌సింగ్ (19) - ఉత్తర్‌ప్రదేశ్, కెప్టెన్ రాజ్ వీర్ సింగ్ చౌహాన్ (పైలట్),లు మరణించారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమాచారం తెలిసిన వెంటనే సీఎం పుష్కర్ సింగ్ ధామి తన సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రయాణీకులందరి భద్రత కోసం బాబా కేదార్‌ను ప్రార్థిస్తున్నానని ఎక్స్‌లో వెల్లడించారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాన్ని ఆపుతా..!

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించానని చెప్పుకున్నారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. రెండుదేశాలు క్షిపణులతో దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌లో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్చల్లో నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. చర్చలు జరుపుతున్నామని.. సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య శాంతి ఏర్పడుతుందంటూ సోషల్ మీడియా ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. తన మధ్యవర్తిత్వంలో ఎన్నో దేశాల మధ్య శాంతి నెలకొందన్న ఆయన.. ఆ క్రెడిట్ మాత్రం తాను తీసుకోలేదన్నారు. ఇటీవల తన వల్లే నెల రోజుల కిందట భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని రాసుకొచ్చారు.తన సోషల్ మీడియా పోస్ట్‌లో ట్రంప్ ఇతర అంతర్జాతీయ వివాదాలు, ఉద్రిక్త పరిస్థితులను ప్రస్తావిస్తూ.. అందులో తాను జోక్యం చేసుకోవడంతో ఉద్రిక్తతలు తగ్గాయన్నారు. సెర్బియా-కొసోవాలాలో దశాబ్దాలుగా ఉన్న ఈ ఉద్రిక్తతలు తగ్గించానని చెప్పుకొచ్చారు. గతంలో బైడెన్ నిర్ణయాలతో దీర్ఘకాలిక అవకాశాలు దెబ్బతిన్నాయని.. బైడెన్ నిర్ణయాలతో జరిగిన తప్పిదాలను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నైలు నదిపై ఆనకట్ట విషయంలోనూ ఈజిప్ట్-ఇథియోపియా మధ్య పోరాటం జరిగిందని.. తన జోక్యం వల్లే ఇరుదేశాల మధ్య శాంతి నెలకొందని పేర్కొన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య త్వరలోనే శాంతి నెలకొంటుందని.. ఈ విషయంలో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

తాను ఏది చేసినా దేనికీ క్రెడిట్ పొందలేదని.. ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు. అయితే, ఇజ్రాయెల్‌పై ఆత్మరక్షణ కోసమే దాడులు చేశామని.. దేశం సైనిక చర్యలను నిలిపివేస్తే ప్రతిదాడులను నిలిపివేస్తామని ఇరాన్ ప్రకటించింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ట్రంప్ ఈ ప్రకటన చేశారు. వాస్తవానికి అంతకు కొద్దిసేపటికి ముందే ఇరాన్‌ను సోషల్ మీడియా పోస్ట్‌లోనే హెచ్చరించడం గమనార్హం. ఇజ్రాయెల్ చేసిన దాడులతో యూఎస్‌కు సంబంధం లేదని.. తమపై దాడికి ప్రయత్నిస్తే కనీవినీ ఎరుగని రీతిలో టెహ్రాన్‌పై దాడి చేస్తామని హెచ్చరించడం ప్రస్తావనార్హం. గతంలోనూ భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నెలకొన్న విషయం తెలిసిందే. భారత్ దాడులకు బెంబేలెత్తిన పాకిస్తాన్ దిగివచ్చింది. తన వల్లే ఉద్రిక్తతలు తగ్గాయని ట్రంప్ క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారు. వాణిజ్యాన్ని ఉపయోగించి రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించినట్టు చెప్పుకోగా.. భారత్ మాత్రం ఆ వ్యాఖ్యలను ఖండించింది.

## తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర నష్టం

హైదరాబాద్: గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు తీసుకెళ్తుండటం అన్యాయమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని బనకచర్లకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్టును డిజైన్ చేసి, కేంద్రానికి ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ సమర్పించడాన్ని హరీష్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఇంకా అనుమతులు రాకముందే ఏపీ ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రికి ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ జూన్ 13, 2025న లేఖ రాసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హరీష్ రావు అభినందించారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతో పాటు నదీ జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘించడమేనని ఆయన స్పష్టం చేశారు. వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు.గోదావరి జలాల్లో తెలంగాణకు 969 టీఎంసీల వాటా ఉందని, ఇప్పటివరకు వినియోగం 600 టీఎంసీలకు పెరిగిందని హరీష్ రావు తన లేఖలో వివరించారు. గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్ వంటి బ్యారేజీల ద్వారా 19 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని గుర్తు చేశారు. చెరువులు, చెక్ డ్యాములు, మిషన్ కాకతీయ, కాల్వల ద్వారా గోదావరి నీటిని వ్యవస్థీకృతంగా వినియోగంలోకి తెచ్చామని పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా (బీఆర్ అంబేద్కర్ ప్రాజెక్టు), కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, ట్రైబ్యునల్ పరిధి పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే, గోదావరి ట్రిబ్యునల్ అనుబంధం 'సీ' ప్రకారం తెలంగాణకు కృష్ణా జలాల్లో అదనంగా 157.5 టీఎంసీలు హక్కుగా లభించాల్సిన వాటా ఉందని హరీష్ రావు గుర్తు చేశారు. ఈ 157.5 టీఎంసీలను నికర జలాల కేటాయింపులు లేని పాత ప్రాజెక్టులకు (ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు) వాడుకునే వెసులుబాటు తెలంగాణకు కలుగుతుందని వివరించారు.

## 20న బంద్‌కు మావోయిస్టుల పిలుపు

హైదరాబాద్, జూన్ 15 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిస్తూ 20న తెలుగు రాష్ట్రాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఓ లేఖను విడుదల చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు టీఎల్ఎన్ఎస్ చలం అలియాస్ ఆనంద్, సుధాకర్, గౌతం, మైలారపు అడెలు అలియాస్ భాసర్‌తోపాటు మరికొందరిని బూటకపు ఎన్‌కౌంటర్ చేసిన కేంద్ర ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండించాలని కోరారు. అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ఉద్దేశంతో 550మందికిపైగా మావోయిస్టులను బూటకపు హత్యలు చేశారని మండిపడ్డారు. మే 21న మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల బసవరాజ్‌తోపాటు 27మందిని పొట్టనపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 3నుంచి నేషనల్ పార్‌లో మరో దాడిని నిర్వహించి ఏడుగురిని హత్య చేసినట్టు జగన్ తెలిపారు. మావోయిస్టు ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినా.. కేంద్రం పట్టించుకోకుండా మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా పనిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం ప్రభుత్వ చర్యలతో అటవీ ప్రాంతంలోని గిరిజనులు భయాందోళనలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్ల నాటకాన్ని ఎండగడుతూ.. కగార్ దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 20న ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో బంద్‌ను పాటించాలని లేఖలో కోరారు.

RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి


తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 229 సోమవారం జూన్ 16 2025, పేజీలు - 4 వెల : 2/-


https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆ ఆఫీసులో ఏసీబీ దాడులు జరిగిన మార్పు రాలేదు....



స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం జూన్ 13 (మనప్రజాప్రతినిధి దినపత్రిక) :ఖమ్మం జిల్లాలో అక్రమ వసూళ్ళకి పుట్టిల్లుగా రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం విరజీళ్ళుతుంది అని జిల్లాలో గుసగుసలు.ఒక చేతితో చేసిన మంచి ఇంకో చేతికి తెలవకూడదు అంటారు పెద్దలు కాని ఇక్కడ అక్రమ వసూళ్లు తన కంటి ముందే జరిగిన నాకు ఏంటి సంబంధం అంటున్న సబ్ రిజిస్టర్. జూనియర్ అసిస్టెంట్ రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పిండి కొద్ది రొట్టి అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఖమ్మం జిల్లాలో రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారింది. ఏసీబీ దాడులు జరిగిన పద్ధతి మార్చుకొని జూనియర్ అసిస్టెంట్ రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏ పని జరగాలన్నా అధికారులకు డబ్బులు ఇవ్వాల్సిందే. ప్రతి రిజిస్ట్రేషన్ కు రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేతులు తడపందే పనులు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది. పైసలుంటే చాలు నిబంధనలు పక్కన పెట్టేస్తారు. అంతా అడ్డదిడ్డంగా పనిచేసేస్తారు. డబ్బులు ఇస్తే ఎంతటి తప్పుడు పనినైనా ఇట్టే చేసేస్తారు అని రూరల్ సబ్ రిజిస్టర్ కి అక్రమ వసూళ్ళ లో పి ఎచ్ డి చేసినట్లుగా అవార్డు ఇవ్వవచ్చు అని స్థానికులలో గుసగుసలు. ఇండ్లు, భవనాలు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు భూముల రిజిస్ట్రేషన్‌ను అనుసరించి క్రయ, విక్రయదారుల నుండి నేరుగా సబ్ రిజిస్ట్రార్ డబ్బులు వసూలు చేయకుండా డాక్యుమెంట్ రైటర్ల ద్వారే వసూళ్ల దందాకు తెర లేపినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం ఇలా ఉంటే, అక్రమ రిజిస్ట్రేషన్లు, తప్పుడు డాక్యుమెంట్స్, రియల్ ఎస్టేట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కూడా ఇక్కడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలా అక్రమ వసూళ్లు చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పైన తగిన చర్యలు తీసుకోవాలి అని ఖమ్మం రూరల్ ప్రజలు కోరుకుంటున్నారు... అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ తో( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో )






-ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ ప్రవర్తన పట్లప్రజల ఆందోళన...?

-అక్రమ వసూళ్ళ లో పిఎచ్ డి చేసిన ఖమ్మం రూరల్ జూనియర్ అసిస్టెంట్

-ఖమ్మం జిల్లాలో అక్రమ వసూళ్ళకి పుట్టిల్లుగా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం విరజీళ్ళుతుంది అని జిల్లాలో గుసగుసలు...?

-తనకి ఆ కార్యాలయంలో జరిగే అక్రమ వసూళ్ళ గురించి ఏమి తెలవదు కాని

-ఒక చేతితో చేసిన మంచి ఇంకో చేతికి తెలవకూడదు అంటారు పెద్దలు కాని ఇక్కడ అక్రమ వసూళ్లు తన కంటి ముందే జరిగిన నాకు ఏంటి సంబంధం అంటున్న -సబ్ రిజిస్టర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్

-ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పిండి కొద్ది రొట్టి అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం...?

-ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కి అక్రమ వసూళ్ళ లో పి ఎచ్ డి చేసినట్లుగా అవార్డు ఇవ్వవచ్చు అని స్థానికులలో గుసగుసలు...?

-ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతివాటం అధికంగా ఉంటుందని జిల్లా వాసులు పేర్కొంటున్నారు...?



# పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యం

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:రాబోయే రోజుల్లో పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని, చెట్లు లేకపోతే మనుగడ లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన లేకుండా ఎక్కడపడితే అక్కడ కొనకర్పాస్ చెట్లను పెంచి, ప్రజల ఆరోగ్యాలతో సంబంధం లేకుండా మొండి వైఖరితో వ్యవహరించిందని.. అందులో భాగంగా నేడు ప్రతిరోజు చెట్లు నరికే పనితో పొద్దటి నుంచి మధ్యాహ్నం వరకు కరెంట్ కట్ చేయాల్సి వస్తుందని ఆరోపించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చెట్లు నరికే పని జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఆలోచన లేకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, కరెంటు తీగల కింద ఇలాంటి చెట్లను పెంచడం వల్లే ఇప్పుడు ఈ దుస్థితి దాపురించిందన్నారు



# మంత్రి భట్టి జన్మదిన వేడుకలు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 15.:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా కల్లూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై డి. హరిత ఆధ్వర్యంలో మామిడి మొక్క నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చారి ,హెడ్ కానిస్టేబుల్ నరసరావు , కానిస్టేబుల్ మంగపతి కల్లూరు మండలం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇజ్జ గాని శ్రీలత, కల్లూరు మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, ఎలమా రెడ్డి వెంకటరామిరెడ్డి ,మత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ దుర్గాభవాని ఉత్సవాలు

మనప్రజాప్రతినిది//మెదక్‌జిల్లా చేగుంట జూన్15:మృగశిర కార్తెలు పురస్కరించుకొని చేగుంట మండల పరిధిలోని చందాయ్ పేట గ్రామంలో వెలిసిన మాత శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్ గుప్త, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హెూమం నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి శ్రీ రేణుక దుర్గమ్మ అమ్మవారికి వేధా బ్రహ్మన పండితులతో, వెధమంత్రోచరణాల,మధ్య పంచామృతంతో,అభిషేకం, పట్టు వస్త్రాలతో,అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరణ, విశేషాలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయని తెలిపారు. సాయంత్రం దేవుని చెరువులో గల పోచమ్మ, ముత్యాలమ్మ, మత్తడి పోచమ్మ , ఆలయాలకు గ్రామస్తులు, బోనాలు తీస్తారని ఒక ప్రకటన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో చేగుంట పట్టణ, మరియు పరిసర గ్రామాలలోని ప్రజలు,పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై కావాలని ఆలయ సభ్యులు కోరారు.






# బిజెపి ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రధాని పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంకల్పంతో సహకార కార్యక్రమంలో భాగంగా మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశాల మేరకు ఆదివారం కొండపాక మండల కేంద్రంలోని రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కొండపాక మండల అధ్యక్షులు నీల సత్యం అన్నారు. ఈ సందర్భంగా నేల సత్యం మాట్లాడుతూ.. 11 ఏళ్లగా దేశం ఎంతో అభివృద్ధి చెందింది అని ప్రపంచ దేశాలలోని భారతదేశం ఎంతో ప్రఖ్యాతిని సంపాదించిందని అన్నారు. అంతర్గతంగా సబ్బా సత్ వికాస్ అనే నినాదంతో ప్రతి గ్రామంలో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఆయన ఆహరీశలు కష్టపడుతున్నారని తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సొప్పరి సుదర్శన్, గడ్డమీది రామస్వామి, షేర్ నరేందర్, మంచాల శ్రీనివాస్ గౌడ్, గిరి నారాయణరెడ్డి, తప్పుడు స్వామి, బర్రె కిషన్, మ0తూరి రాజు, ఉప్పరి ఆంజనేయులు, మేడమైన కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మతా పెద్దలతో ప్రార్థనలు

మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో,ఎమ్మెల్యే%డ% బిఆర్ఎస్ పార్టీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కాలుకు గాయమైనందున యశోద హాస్పిటల్ లో ఆపరేషన్ అయి వైద్యం పొందుతున్న ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని చేర్యాల పట్టణం లోని రామాలయం, చర్చి, మసీదులలో, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక పార్టీ శ్రేణుల సమక్షంలో సర్వమతాధిపతుల చేత ప్రార్థనలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాట్లాడుతూ నిరంతరం జనగామ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి విషయంలో గానీ , ఆరోగ్య విషయంలో గాని, విద్యా పరంగా గాని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు ఎమ్మెల్యే దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురవడం బాధాకరం అని అన్నారు,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పార్టీ నాయకుల అభిమానంతో దేవుని ఆశీర్వాదంతో త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, నాయకులు: మంచాల కొండయ్య, శివ గారి అంజయ్య, యాట యాదగిరి, పచ్చిమడ్ల సిద్ధి రాములు గౌడ్, బి రెడ్డి ఇన్నారెడ్డి,పచ్చిమ డ్ల మానస గౌడ్,నర్రా ఐలయ్య,చింతల పరుశరాములు,యాట బిక్షపతి,రాళ్ల బండి పరిపూర్ణం,కామల్ల అనిల్, కూరపాటి మధు ,పాక బాలయ్య,ఇప్పకాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



-ప్రజల ఆశీస్సులతో దేవుని దయతో ఎమ్మెల్యే త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలి రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య.

# పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం, తరిగొప్పుల మండల కేంద్రంలో ఆదివారం రోజున మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లులకు భూమి పూజ కార్యక్రమం జరిగినది, పేదవాడి సొంతింటి కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన తరిగొప్పుల గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు.జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు మరియు ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షతన, ఈరోజు తరిగొప్పుల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగినది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అలాగే రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ వలన రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసి రెడ్డి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రవల్లి పోచయ్య, మండల్ ప్రధాన కార్యదర్శి పింగిలి ఇంద్రారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రఘునందన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: పేద ప్రజల ఆశాజ్యోతి తిరుమలగిరి మండల అభివృద్ధి దాత నిస్వార్ధ ప్రజా సేవకుడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్న అంటే నేను ఉన్న అంటూ అనునిత్యం ప్రజాసేవకే అంకితమై,పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు కిషోర్ కుమార్ కు తుంగతుర్తి నియోజకవర్గం లోనిముఖ్య నాయకుని గా ఉంటూ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తిరుమలగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నాడు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంకేపల్లి నరోత్తం రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దుపటి రవీందర్ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు కందుకూరి బాబు ఎస్టీ సెల్ అధ్యక్షులు యాకూబ్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య వేల్పుల లింగయ్య ,ఎండి షకిల్ పాషా కొంపెల్లి రామ్మూర్తి గౌడ్ యాకుబ్ పాషా, దయా యాదవ్, కారుపోతుల నరేష్ గోపా



# తన కుటుంబ త్యాగానికి చిహ్నం నాన్న

పాములపాడు:-జూన్ 14 ( మన ప్రజా ప్రతినిధి):- తన కుటుంబ త్యాగానికి చిహ్నం నాన్న నాన్న చేయి పట్టుకో నడక బాగా నేర్చుకో కొండంత ప్రేమ ఉన్న ఆయన మనసు తెలుసుకో.అహర్నిశలు శ్రమించే ఆయన హస్తాలు చూడు. నాన్నను మించినోడు ఈ జగతిలోనే లేడు. బాధ్యతల్ని మోసుకొని కష్టాలన్నీ దాచుకొని మన బంగారు భవితకై కొవ్వత్తి లాగా మనకై ఆయన జీవితం కరిగిపోవును. నాన్న లాంటి మహాతు అర్థం చేసుకొనుటకు ఈ జీవితం చాలదు ఆయన ఋణమెప్పుడు తీరదు. కనుక నాన్న మనసు వెన్న అని తెలుసుకొని భార్యా, పిల్లలు ఇబ్బంది పెట్టకుండా ఉన్నదాంట్లోనే తృప్తిగా సంతోషంగా జీవించాలని కోరుకుంటూ అందరికీ పేరుపేరునా లబ్బి వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే వారు నాన్నల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



-నా కుటుంబ త్యాగానికి చిహ్నం నాన్న నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి(కవి)

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం వెలకట్టలేనిది



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా: సూర్యాపేట టౌన్ నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా. కల్నల్ సంతోష్ బాబు 5 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల సంతోష్ బాబు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హాజరై జిల్లా పోలీస్ శాఖ తరపున కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్మీ జవాన్ గా విరోచితంగా పోరాడి దేశ రక్షణలో అసువులుభాషారు, వీరి త్యాగం వెలకట్టలేని అన్నారు. వీరి లోటు తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు చాలా బాధ కలిగిస్తుంది అయినప్పటికీ దేశ వ్యాప్తంగా కల్నల్ సంతోష్ బాబు త్యాగాన్ని గుర్తించి నివాలర్పించడం, స్మరించుకోవడం ఆ కుటుంబానికి ఓదార్పు అన్నారు. ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకు పౌరులు కృషి చేయాలని అన్నారు. యువత దేశానికి భవిష్యత్తు ఇలాంటి యువత నేడు చెడు వ్యసనాలకు గురై నిర్వీర్యం అవుతున్నారు, యువత కల్నల్ త్యాగాన్ని, ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్నల్ కుటుంబ సభ్యులు, ఆర్మీ అధికారులు, ఆర్మీ జవాన్లు సంక్షేమం సంఘం, ఎన్ సిసి విద్యార్థులు, పౌరులు, పట్టణ ప్రముఖులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: 2025 జూన్ 29 30 తేదీలలో హనుమకొండలో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతుంది. రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది. సంభాషించింది. మొదటి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పుల్లో మరణించారు ఆ తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండాపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలపై ప్రధాన విప్లవ పార్టిగా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంటరీ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటు ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను కావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది. ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్ 1997 మార్చి. సూర్యాపేట డిక్లరేషన్ 1997. వరంగల్ డిక్లరేషన్ 1997 డిసెంబర్లో తెలంగాణ సమాజంలో కదలికను తీసుకొచ్చారు మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు. ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9 న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది. పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని లక్ష్యంతో తన కార్యాచరణ రూపొందించుకుంది. గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజల హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించింది. కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజి లేకుండా సంస్థ పోరాడింది .ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీ పీఎఫ్ నాయకులను కార్యకర్తల ను అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది. తిరిగి సంస్థ తన బలాన్ని కూడా కొట్టుకొని ప్రజల్లో ప్రజాస్వామ్య తెలంగాణకై పనిచేస్తుంది. ఈ క్రమంలో హనుమకొండలో తెలంగాణ ప్రజాఫంట్ నాల్గవ మహాసభలను జరుపుకుంటుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర బాధ్యులు సత్తయ్య సార్ మరియు చంద్రమౌళి, పొలి శెట్టి శ్రీనివాస్, మల్లుపల్లి శ్రీశైలం, మండల లింగం, హరీష్ మరియు పిడిఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గ రాములు. తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు

మనప్రజాప్రతినిధి //హైదరాబాద్ :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ నందు నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులుభట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఆలింగనం చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు ఆకాంక్షించారు





# టీడీపీ నమ్ముకున్న ప్రతి కార్యకర్త కీ పదవులు



-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.
-సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం రాయలసీమ ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుపై వత్తిడి పెంచండి.:-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

నంద్యాల జూన్ 14 ( మన ప్రజా ప్రతినిధి):-రాయలసీమ రైతులకు మేలుజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం రాయలసీమ మంత్రులు, ఎం. పి లు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వత్తిడి పెంచి రాయలసీమ శాశ్వత కరువు, వలసల నిర్మూలనకు కృషి చేయాలని, ఇప్పటికే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తాను పలు మార్లు సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళామని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేయాలనుకునే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని నంద్యాల జిల్లా లోని కొందరు టీడీపీ నేతలకు చురకలు అంటిస్తూ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు.

ఆదివారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ గా వై. నాగేశ్వరావు పదవి ప్రమాణ స్వీకార సభలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో బైరెడ్డి మాట్లాడుతూ ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టయ్ అంటూ మహాకవి గురజాడ అప్పారావు కవితను ఉటంకిస్తూ ప్రజా ప్రతినిధులు ఒట్టి మాటలు కాకుండా రాయలసీమ రైతులకు గట్టిమేలు తలపెట్టేందుకు కృషి చేయాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా, ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు పర్యాయాలు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా తాను బాధ్యతగా పనిచేసి ప్రజా సేవలో కొనసాగుతున్నానని, ప్రస్తుతం నంద్యాల ఎంపీగా తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి కూడా ప్రజా సేవచేస్తున్నారని అది తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమైనందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తు చేశారు. నంద్యాల జిల్లాలో కొందరు టీడీపీలో భాధ్యతాయుత పదవుల్లో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయం చేయాలనే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని టీడీపీలో గ్రూప్ కట్టేవారికి బైరెడ్డి చురకలు అంటించారు. ˚డీపీని నమ్ముకొని ఉన్న వారికీ పదవులు వస్తాయి అన్నవాటికి ఎన్ ఎం డి ఫరూక్ నిదర్శనమని, ఎన్ టీ ఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ఫరూక్ నిజమైన టీడీపీ కార్యకర్తగా ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వీకర్ గా, డిప్యూటీ స్వీకర్ గా, పలు మార్లు రాష్ట్ర మంత్రి గా, ప్రస్తుత రాష్ట్ర మంత్రి గా ఫరూక్ ప్రజా సేవ చేయడం జరుగుతుందని బైరెడ్డి వివరించారు. తాను ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు గా ఉన్న సమయంలో వై. నాగేశ్వరయాదవ్ చురుకైన టీడీపీ కార్యకర్త అని పార్టీని నమ్ముకున్నందుకు సీఎం చంద్రబాబు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ లిమిటెడ్ కు అధ్యక్షులుగా నాగేశ్వరయాదవ్ కు అవకాశం ఇచ్చారని, ఈ పదవి రైతుల మేలుకోసం ఉపయోగించాలని బైరెడ్డి నాగేశ్వరయాదవ్ కు సలహా ఇచ్చారు.

# రైలు బండి కాదు..
# ఇది చిన్నారుల బడి...






నంగునూర్ జూన్ 15 ( ప్రజాప్రతినిధి):- చుక్ చుక్ రైలు వస్తుంది దూరం దూరం జరగండి ఆగిన తరువాత ఎక్కండి ...అంటూ బడికి వెళ్ళే పిల్లలు చుక్ బుక్ రైలు ఆట ఆడుకుంటారు. అటువంటిది రైలు బడికి వచ్చేస్తే ఎలా ఉంటుంది. ఇదిగో ఇలా ఉంటుంది. అదొక రైలు బడి. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఇది. ఈ పాఠశాల తరగతి గదులను రైలు బోగీలుగా మార్చారు. లోపలి గోడలను రంగుల బొమ్మలతో ఆకర్షణీయమైన పాఠాలుగా మార్చారు. తరగతి ప్రకృతి అందాలను పాఠాలుగా మార్చి చిన్నారులకు వైవిధ్యంగా విద్యను అందిస్తున్నారు. దీంతో బడి పేరెత్తితే గందరగోళం సృష్టించే పిల్లలు ఇప్పుడు బడికి వెళ్లేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన విధానంలో, ఆహ్లాదకర విధానంలో బోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో యూకేజీ తోపాటు ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి వరకు విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు బండారు ప్రసాదరెడ్డి, ఎం.డి.రఫీక్, కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి ఈ బడిలో పని చేస్తుండగా వీరికి తోడు మరో ఇద్దరు ప్రైవేట్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఉపాధ్యాయులు వినూత్న ఆలోచన చేశారు. దీంట్లో భాగంగానే తరగతి గదులను రైలు బోగీలుగా అలంకరించారు. పాఠశాలకు పురాతన భవనం ఉంది. మన ఊరు మనబడి పథకం కింద మూడు తరగతి గదులను నిర్మించారు. ఈ తరగతి గదులలో రెండింటిని గ్రౌండ్ ఫ్లోర్లో, వీటిపై ఒక గదిని మొదటి అంతస్తులో నిర్మించారు. కింద గ్రౌండ్ ఫ్లోర్లో నిర్మించిన రెండు గదులకు రైలు బోగీల మాదిరిగా రంగులు వేయించారు. దీంతో బయటి నుంచి చూసే వారికి రైలు వలె ఆకర్షణీయంగా కనిపిస్తూ కనువిందు చేస్తోంది. తరగతి గదిలో తెలుగు, ఇంగ్లీష్ భాషలకు సంబంధించిన అక్షరాలు, గుణింతాలు, గణితంలోని అంకెలు, సంఖ్యలను ఆకర్షణీయమైన బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం మంజూరు చేసిన నిధుల నుంచి రూ.50 వేల వరకు వెచ్చించి అందంగా తీర్చిదిద్దారు. ఈ భవనాన్ని చూసి విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగింది. అన్ని పాఠశాలలో కన్న కూడా ఈ పాఠశాల విభిన్నంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ పాఠశాల బాగా నచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.